## అపొస్తలుడైన పౌలు

# గలతీయులకు వ్రాసిన పత్రిక

ఈ పత్రిక కూడా అపొస్తలుడైన పౌలు వ్రాసిన పత్రిక. యూదా ప్రాంతములో వున్న అనేకమైన సంఘములను ఉద్దేశించి వ్రాసిన పత్రిక ఇది. పౌలు తాను చేయుచున్న బోధను సమర్థించుకొనుచు, అన్యజనుల నుండి క్రైస్తవులు కానున్నవారు ధర్మశాస్త్రములోని ఆజ్ఞలకు లోబడి యుండవలెనని వాదించువారిని గద్దించుచు, తప్పుడు బోధలను ఖండించాడు. ఈ పత్రిక ఎక్కడనుండి వ్రాయబడిందనే దానిపై విభిన్న అభిప్రాయములున్నాయి. దీనిని పౌలు క్రీ.శ 49-57 మధ్య కాలముతో వ్రాసియుండవచ్చును.

ఈ పత్రికలోని 149వ వచనములు 6 అధ్యాయములుగా విభజింపబడినవి.

### గలతీయులకు వ్రాసిన పత్రిక-అనుక్రమణిక


| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-9 | శుభ వచనములు - గలతీయులనుబట్టి పౌలుకు కలిగిన ఆశాభంగము |
| 1:10-14 | పౌలు ప్రకటించిన క్రీస్తు సువార్త |
| 1:15-24 | మనలను హింసపెట్టిన వాడు మన మతమును ప్రకటించుచున్నాడు |
| 2:1-10 | యెరూషలేములో పౌలు సేవ ఒప్పుకొనబడెను |
| 2:11-14 | పౌలు పేతురును గద్దించుట |
| 2:15-21 | ధర్మశాస్త్రము యొక్క నిష్ప్రయోజకత్వము |
| 3:1-5 | దేవుని అంగీకరించుటకు మూలము విశ్వాసమే |
| 3:6-9 | అబ్రాహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా ఎంచబడెను |
| 3:10-14 | నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును |
| 3:15-18 | దేవుడు అబ్రాహామునకు వాగ్దానమువలననే దానిని అనుగ్రహించెను |
| 3:19-29 | ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యము - విశ్వాసము వలన ఫలితము |
| 4:1-7 | క్రీస్తునందలి విశ్వాసము ద్వారా కలుగు దైవకుమారత్వము |
| 4:8-11 | విశ్వాసమునుండి వెనుకకు మరల కూడదని పౌలు హెచ్చరిక |
| 4:12-18 | శరీరదౌర్బల్యముకలిగినను నేను సువార్త మీకు ప్రకటించితిని |
| 4:19-20 | మీ మధ్యకు వచ్చి మీతో మాటలాడగోరుచున్నాను |
| 4:21-31 | పాత నిబంధన నుండి ఒక సాదృశ్యము |
| 5:1-12 | క్రీస్తునందుండు వారికి సున్నతిపొందక పోవుటయందేమియు లేదు |
| 5:13-26 | స్వాతంత్ర్యము ప్రేమవలన ఏలబడుట - పరిశుద్ధాత్మ నడిపింపు |
| 6:1-11 | అభ్యాస సిద్ధమైన హెచ్చరికలు |
| 6:12-15 | యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించను |
| 6-16-18 | మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మతో ఉండును గాక |




*1*

# THE EPISTLE OF PAUL TO GALATIANS

అపొస్తలుడైన పౌలు

## గలతీయులకు వ్రాసిన పత్రిక

*The churches in Galatia were formed partly of converted Jews, and partly of Gentile converts, as was generally the case. St. Paul asserts his apostolic character and the doctrines he taught, that he might confirm the Galatian churches in the faith of Christ, especially with respect to the important point of justification by faith alone. Thus the subject is mainly the same as that which is discussed in the epistle to the Romans, that is, justification by faith alone. In this epistle, however, attention is particularly directed to the point, that men are justified by faith without the works of the law of Moses. Of the importance of the doctrines prominently set forth in this epistle, Luther thus speaks: "We have to fear as the greatest and nearest danger, lest Satan take from us this doctrine of faith, and bring into the church again the doctrine of works and of men's traditions. Wherefore it is very necessary that this doctrine be kept in continual practice and public exercise, both of reading and hearing. If this doctrine be lost, then is also the doctrine of truth, life and salvation, lost and gone."*

## GALATIANS 1

*The apostle Paul asserts his apostolic character against such as*
*lessened it. (1-5)* Paul, an apostle, (not of men, neither by man, but by
Jesus Christ, and God the Father, who raised him from the dead;)
*2* And all the brethren which are with me, unto the churches of Galatia:
*3* Grace be to you and peace from God the Father, and from our Lord
Jesus Christ, *4* Who gave himself for our sins, that he might deliver
us from this present evil world, according to the will of God and our
Father: *5* To whom be glory for ever and ever. Amen

## మొదటి అధ్యాయము

### శుభవచనములు

మనుష్యుల మూలముగానైనను ఏ మనుష్యుని వలననైనను కాక, యేసుక్రీస్తు
వలనను,ఆయనను మృతులలో నుండి లేపిన తండ్రియైన దేవునివలనను అపొస్తలుడుగా
నియమింపబడిన పౌలను నేనును, 2 నాతో కూడనున్న సహోదరులందరును, గలతీయలో
ఉన్న సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది. 3 తండ్రియైన దేవుని నుండియు మన
ప్రభువైన యేసుక్రీస్తు నుండియు మీకు కృపయు సమాధానమును కలుగును గాక. 4 మన
తండ్రియైన దేవుని చిత్త ప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్ట కాలములో నుండి
విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను అప్పగించుకొనెను. 5 దేవునికి
యుగయుగములకు మహిమ కలుగును గాక. ఆమేన్.

*St. Paul was an apostle of Jesus Christ; he was expressly appointed by him, consequently by God the Father, who is one with him in respect of his Divine nature,*

*and who appointed Christ as Mediator. Grace, includes God's good-will towards us, and his good work upon us; and peace, all that inward comfort, or outward prosperity, which is really needful for us.*

*He reproves the Galatians for revolting from the gospel of Christ under the influence of evil teachers. (6-9)* I marvel that ye are so soon removed from him that called you into the grace of Christ unto another gospel: *7* Which is not another; but there be some that trouble you, and would pervert the gospel of Christ. *8* But though we, or an angel from heaven, preach any other gospel unto you than that which we have preached unto you, let him be accursed. *9* As we said before, so say I now again, If any man preach any other gospel unto you than that ye have received, let him be accursed.

## గలతీయులనుబట్టి పౌలుకు కలిగిన ఆశాభంగము

6 క్రీస్తు కృపనుబట్టి మిమ్మును పిలిచినవానిని విడిచి, భిన్నమైన సువార్తతట్టుకు
మీరింత త్వరగా తిరిగి పోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. 7 అది మరియొక సువార్త
కాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు.
8 మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి
వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక.
9 మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన
సువార్త గాక మరియొకటి ఎవడైనను మీకు ప్రకటించిన యెడలవాడు శాపగ్రస్తుడవును గాక.

*Those who would establish any other way to heaven than what the gospel of Christ reveals, will find themselves wretchedly mistaken. The apostle presses upon the Galatians a due sense of their guilt in forsaking the gospel way of justification; yet he reproves with tenderness, and represents them as drawn into it by the arts of some that troubled them. In reproving others, we should be faithful, and yet endeavour to restore them in the spirit of meekness.*

*He proves the Divine authority of his doctrine and mission; and declares what he was before his conversion and calling. (10-14)* For do I now persuade men, or God? or do I seek to please men? for if I yet pleased men, I should not be the servant of Christ. *11* But I certify you, brethren, that the gospel which was preached of me is not after man. *12* For I neither received it of man, neither was I taught it, but by the revelation of Jesus Christ. *13* For ye have heard of my conversation in time past in the Jews' religion, how that beyond measure I persecuted the church of God, and wasted it: *14* And profited in the Jews' religion above many my equals in mine own nation, being more exceedingly zealous of the traditions of my fathers.

## పౌలు ప్రకటించిన క్రీస్తు సువార్త

10 ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొన జూచుచున్నానా? దేవుని
దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోష పెట్టగోరుచున్నానా?
నేనిప్పటికిని మనుషులను సంతోషపెట్టువాడనైతే క్రీస్తు దాసుడను కాకయే పోవుదును. 11







సహోదరులారా,నేను ప్రకటించిన సువార్త మనుషుని యోచన ప్రకారమైనది కాదని మీకు
తెలియజెప్పుచున్నాను. 12 మనుష్యుని వలన నేను దానిని పొందలేదు, నాకేవడును దాని
బోధింపనులేదు గాని, యేసుక్రీస్తు బయలుపరచుట వలననే అది నాకు లభించినది. 13
పూర్వమందు యూదా మతస్థుడనై ఉన్నప్పుడు నేను దేవుని సంఘమును అపరిమితముగా
హింసించి నాశనము చేయుచు, 14 నా పితరుల పారంపర్యాచారమందు విశేషాసక్తి గలవాడనై,
నా స్వజాతీయులలో నా సమానవయస్కులైన అనేకులకంటె యూదుల మతములో ఆధిక్యత
నొందితినని నా నడవడినిగూర్చి మీరు వింటిరి.

*In preaching the gospel, the apostle sought to bring persons to the obedience, not of men, but of God. But Paul would not attempt to alter the doctrine of Christ, either to gain their favour, or to avoid their fury. In so important a matter we must not fear the frowns of men, nor seek their favour, by using words of men's wisdom. Concerning the manner wherein he received the gospel, he had it by revelation from Heaven. He was not led to Christianity, as many are, merely by education.*

And how he proceeded after it. (15-24) 15 But when it pleased God, who separated me from my mother's womb, and called me by his grace, 16 To reveal his Son in me, that I might preach him among the heathen; immediately I conferred not with flesh and blood: 17 Neither went I up to Jerusalem to them which were apostles before me; but I went into Arabia, and returned again unto Damascus. 18 Then after three years I went up to Jerusalem to see Peter, and abode with him fifteen days. 19 But other of the apostles saw I none, save James the Lord's brother. 20 Now the things which I write unto you, behold, before God, I lie not. 21 Afterwards I came into the regions of Syria and Cilicia; 22 And was unknown by face unto the churches of Judaea which were in Christ: 23 But they had heard only, That he which persecuted us in times past now preacheth the faith which once he destroyed. 24 And they glorified God in me.

15 ఆయినను తల్లిగర్భమునందు పడినది మొదలుకొని నన్ను ప్రత్యేకపరచి, తన
కృపచేత నన్ను పిలిచిన దేవుడు నేను అన్యజనులలో తన కుమారుని ప్రకటింపవలెనని,
16 ఆయనను నాయందు బయలుపరప ననుగ్రహించినప్పుడు మనుష్యమాత్రులతో నేను
సంప్రదింపలేదు. 17 నాకంటె ముందుగా అపొస్తలులైన వారియొద్దకు యెరూషలేమునకైనను
వెళ్లనులేదు గాని వెంటనే అరేబియా దేశములోనికి వెళ్లితిని; పిమ్మట దమస్కు పట్టణమునకు
తిరిగి వచ్చితిని. 18 అటుపైన మూడు సంవత్సరములైన తరువాత కేఫాను పరిచయము
చేసికొనవలెనని యెరూషలేమునకు వచ్చి అతనితోకూడ పదునయిదు దినములుంటిని. 19
అతనిని తప్ప అపొస్తలులలో మరి ఎవనిని నేను చూడలేదు గాని, ప్రభువు యొక్క సహోదరుడైన
యాకోబును మాత్రము చూచితిని. 20 నేను మీకు వ్రాయుచున్న ఈ సంగతుల విషయమై,
ఇదిగో దేవుని యెదుట నేను అబద్ధమాడుట లేదు. 21 పిమ్మట సిరియ, కిలికియ
ప్రాంతములలోనికి వచ్చితిని. 22 క్రీస్తునందున్న యూదయ సంఘముల వారికి నా ముఖ
పరిచయము లేకుండెను గాని, 23 మునుపు మనలను హింసపెట్టినవాడు తాను పూర్వమందు

పాడుచేయుచు వచ్చిన మతమును ప్రకటించుచున్నాడను సంగతి మాత్రమే విని, 24 వారు నన్ను బట్టి దేవుని మహిమ పరచిరి.

*St. Paul was wonderfully brought to the knowledge and faith of Christ. All who are savingly converted, are called by the grace of God; their conversion is wrought by his power and grace working in them. It will but little avail us to have Christ revealed to us, if he is not also revealed in us. He instantly prepared to obey, without hesitating as to his worldly interest, credit, ease, or life itself. And what matter of thanksgiving and joy is it to the churches of Christ, when they hear of such instances to the praise of the glory of his grace, whether they have ever seen them or not! They glorify God for his power and mercy in saving such persons, and for all the service to his people and cause that is done, and may be further expected from them.*

# GALATIANS 2

*The apostle declares his being owned as an apostle of the Gentiles. (1-10)* Then fourteen years after I went up again to Jerusalem with Barnabas, and took Titus with me also. *2* And I went up by revelation, and communicated unto them that gospel which I preach among the Gentiles, but privately to them which were of reputation, lest by any means I should run, or had run, in vain. *3* But neither Titus, who was with me, being a Greek, was compelled to be circumcised: *4* And that because of false brethren unawares brought in, who came in privily to spy out our liberty which we have in Christ Jesus, that they might bring us into bondage: *5* To whom we gave place by subjection, no, not for an hour; that the truth of the gospel might continue with you. *6* But of these who seemed to be somewhat, (whatsoever they were, it maketh no matter to me: God accepteth no man's person:) for they who seemed to be somewhat in conference added nothing to me: *7* But contrariwise, when they saw that the gospel of the uncircumcision was committed unto me, as the gospel of the circumcision was unto Peter; *8* (For he that wrought effectually in Peter to the apostleship of the circumcision, the same was mighty in me toward the Gentiles:) *9* And when James, Cephas, and John, who seemed to be pillars, perceived the grace that was given unto me, they gave to me and Barnabas the right hands of fellowship; that we should go unto the heathen, and they unto the circumcision. *10* Only they would that we should remember the poor; the same which I also was forward to do.

## రెండవ అధ్యాయము

### యెరూషలేములో పౌలు సేవ ఒప్పుకొనబడెను

ఆటుపిమ్మట పదునాలుగు సంవత్సరములైన తరువాత నేను తీతును వెంటబెట్టుకొని బర్నబాతోకూడ యెరూషలేమునకు తిరిగి వెళ్లితిని. 2 దేవదర్శన ప్రకారమే వెళ్లితిని. మరియు నా ప్రయాస వ్యర్థమవునేమో లేక వ్యర్థమైపోయినదేమో అని నేను అన్యజనులలో ప్రకటించుచున్న సువార్తను వారికిని ప్రత్యేకముగా ఎన్నికైన వారికిని విశదపరచితిని. 3 అయినను నాతోకూడనున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు







బలవంతపెట్టబడలేదు. 4 మనలను దాసులుగా చేసికొన వలెనని క్రీస్తుయేసువలన మనకు కలిగిన మన స్వాతంత్ర్యమును వేగుచూచుటకు, రహస్యముగా తేబడి దొంగతనముగా ప్రవేశించిన కపట సహోదరులవలన జరిగినది. 5 సువార్త సత్యము మీ మధ్యను నిలుచునట్లు మేము వారికి ఒక్క గడియయైనను లోబడుటకు ఒప్పుకొనలేదు. 6 ఎన్నికైన వారుగా ఎంచబడిన వారియొద్ద నేనేమియు నేర్చుకొనలేదు; వారెంతటివారైనను నాకు లక్ష్యము లేదు, దేవుడు నరుని వేషము చూడడు. ఆ ఎన్నికైనవారు నాకేమియు ఉపదేశింపలేదు. 7 అయితే సున్నతి పొందినవారికి బోధించుటకై సువార్త పేతురుకేలాగు అప్పగింపబడెనో, ఆలాగు సున్నతి పొందనివారికి బోధించుటకై నా కప్పగింపబడెనని వారు చూచినప్పుడు, 8 అనగా సున్నతి పొందినవారికి అపొస్తలుడవుటకు పేతురునకు సామర్థ్యము కలుగజేసినవాడే అన్యజనులకు అపొస్తలుడనవుటకు నాకును సామర్థ్యము కలుగజేసెనని వారు గ్రహించినప్పుడు, 9 స్తంభములుగా ఎంచబడిన యాకోబు కేఫా యోహాను అను వారు నాకు అనుగ్రహింపబడిన కృపను కనుగొని, మేము అన్యజనులకును తాము సున్నతిపొందిన వారికిని అపొస్తలులుగా ఉండవలెనని చెప్పి, తమతో పాలివార మనుటకు సూచనగా నాకును బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి. 10 మేము బీదలను జ్ఞాపకము చేసికొనవలెనని మాత్రమే వారు కోరిరి; ఆలాగు చేయుటకు నేనును ఆసక్తి కలిగియుంటిని.

*Observe the apostle's faithfulness in giving a full account of the doctrine he had preached among the Gentiles, and was still resolved to preach, that of Christianity, free from all mixture of Judaism. This doctrine would be ungrateful to many, yet he was not afraid to own it. His care was, lest the success of his past labours should be lessened, or his future usefulness be hindered. While we simply depend upon God for success to our labours, we should use every proper caution to remove mistakes, and against opposers. There are things which may lawfully be complied with, yet, when they cannot be done without betraying the truth, they ought to be refused.*

*He had publicly opposed Peter for judaizing. (11-14)* But when Peter was come to Antioch, I withstood him to the face, because he was to be blamed. *12* For before that certain came from James, he did eat with the Gentiles: but when they were come, he withdrew and separated himself, fearing them which were of the circumcision. *13* And the other Jews dissembled likewise with him; insomuch that Barnabas also was carried away with their dissimulation. *14* But when I saw that they walked not uprightly according to the truth of the gospel, I said unto Peter before them all, If thou, being a Jew, livest after the manner of Gentiles, and not as do the Jews, why compellest thou the Gentiles to live as do the Jews?

### పౌలు పేతురును గద్దించుట

11 అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని. 12 ఏలయనగా యాకోబు నొద్ద నుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను గాని, వారు రాగానే సున్నతి పొందిన వారికి భయపడి వెనుకతీసి వేరైపోయెను. 13 తక్కిన యూదులును అతనితో

కలిసి మాయవేషము వేసికొనిరి గనుక బర్నబా కూడ వారి వేషధారణము చేత మోసపోయెను. 14 వారు సువార్త సత్యము చొప్పున క్రమముగా నడుచుకొనకపోవుట నేను చూచినప్పుడు అందరి యెదుట కేఫాతో నేను చెప్పినదేమనగా – నీవు యూదుడవై యుండియు యూదులవలె కాక అన్యజనులవలెనే ప్రవర్తించుచుండగా, అన్యజనులు యూదులవలె ప్రవర్తింపవలెనని ఎందుకు బలవంతము చేయుచున్నావు ?

*Notwithstanding Peter's character, yet, when Paul saw him acting so as to hurt the truth of the gospel and the peace of the church, he was not afraid to reprove him. When he saw that Peter and the others did not live up to that principle which the gospel taught, and which they professed, namely, That by the death of Christ the partition wall between Jew and Gentile was taken down, and the observance of the law of Moses was no longer in force; as Peter's offence was public, he publicly reproved him. There is a very great difference between the prudence of St. Paul, who bore with, and used for a time, the ceremonies of the law as not sinful, and the timid conduct of St. Peter, who, by withdrawing from the Gentiles, led others to think that these ceremonies were necessary.*

*And from thence he enters upon the doctrine of justification by faith in Christ, without the works of the law. (15-21) 15* We who are Jews by nature, and not sinners of the Gentiles, *16* Knowing that a man is not justified by the works of the law, but by the faith of Jesus Christ, even we have believed in Jesus Christ, that we might be justified by the faith of Christ, and not by the works of the law: for by the works of the law shall no flesh be justified. *17* But if, while we seek to be justified by Christ, we ourselves also are found sinners, is therefore Christ the minister of sin? God forbid. *18* For if I build again the things which I destroyed, I make myself a transgressor. *19* For I through the law am dead to the law, that I might live unto God. *20* I am crucified with Christ: nevertheless I live; yet not I, but Christ liveth in me: and the life which I now live in the flesh I live by the faith of the Son of God, who loved me, and gave himself for me. *21* I do not frustrate the grace of God: for if righteousness come by the law, then Christ is dead in vain.

### ధర్మశాస్త్రము యొక్క నిష్ప్రయోజకత్వము

15 మనము జన్మమువలన యూదులమే గాని అన్యజనులలో చేరిన పాపులము కాము. 16 మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసము వలననే గాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని ఎరిగి మనమును ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున గాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తు నందు విశ్వాసముంచి యున్నాము; ధర్మశాస్త్ర సంబంధ క్రియల మూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు గదా? 17 కాగా మనము క్రీస్తునందు నీతిమంతులమని తీర్చబడుటకు వెదకుచుండగా మనము పాపులముగా కనబడినయెడల, ఆ పక్షమందు క్రీస్తు పాపమునకు పరిచారకుడాయెనా? అట్లనరాదు. 18 నేను పడగొట్టిన వాటిని మరల కట్టినయెడల నన్ను నేనే అపరాధినిగా కనుపరచు కొందును గదా? 19 నేనైతే దేవుని విషయమై జీవించు నిమిత్తము ధర్మశాస్త్రమువలన ధర్మశాస్త్రము విషయమై చచ్చినవాడనైతిని.







20 నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను. 21 నేను దేవుని కృపను నిరర్థకము చేయను; నీతి ధర్మశాస్త్రము వలననైతే ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ప్రయోజనమే.

*Paul, having thus shown he was not inferior to any apostle, not to Peter himself, speaks of the great foundation doctrine of the gospel. For what did we believe in Christ? Was it not that we might be justified by the faith of Christ? If so, is it not foolish to go back to the law, and to expect to be justified by the merit of moral works, or sacrifices, or ceremonies? The occasion of this declaration doubtless arose from the ceremonial law; but the argument is quite as strong against all dependence upon the works of the moral law, as respects justification. Here, in his own person, the apostle describes the spiritual or hidden life of a believer. The old man is crucified, romans 6:6 , but the new man is living; sin is mortified, and grace is quickened. He has the comforts and the triumphs of grace; yet that grace is not from himself, but from another. Believers see themselves living in a state of dependence on Christ. Hence it is, that though he lives in the flesh, yet he does not live after the flesh.*

## GALATIANS 3

*The Galatians reproved for departing from the great doctrine of justification alone, through faith in Christ. (1-5)* O foolish Galatians, who hath bewitched you, that ye should not obey the truth, before whose eyes Jesus Christ hath been evidently set forth, crucified among you? *2* This only would I learn of you, Received ye the Spirit by the works of the law, or by the hearing of faith? *3* Are ye so foolish? having begun in the Spirit, are ye now made perfect by the flesh? *4* Have ye suffered so many things in vain? if it be yet in vain. *5* He therefore that ministereth to you the Spirit, and worketh miracles among you, doeth he it by the works of the law, or by the hearing of faith?

## మూడవ అధ్యాయము

### దేవుని అంగీకరించుటకు మూలము విశ్వాసమే, గాని ధర్మశాస్త్రము కాదు

ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను? సిలువవేయబడిన వాడైనట్టుగా యేసుక్రీస్తు మీ కన్నుల యెదుట ప్రదర్శింపబడెను గదా? 2 ఇది మాత్రమే మీ వలన తెలిసికొన గోరుచున్నాను; ధర్మశాస్త్ర సంబంధ క్రియలవలన ఆత్మను పొందితిరా? లేక విశ్వాసముతో వినుటవలన పొందితిరా? 3 మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, ఇప్పుడు శరీరానుసారముగా పరిపూర్ణులగుదురా? 4 వ్యర్థముగానే ఇన్ని కష్టములు అనుభవించితిరా? అది నిజముగా వ్యర్థమగునా? 5 ఆత్మను మీకు అనుగ్రహించి, మీలో అద్భుతములు చేయించువాడు ధర్మశాస్త్ర సంబంధ క్రియలవలననా? లేక విశ్వాసముతో వినుటవలననా చేయించుచున్నాడు ?

*Several things made the folly of the Galatian Christians worse. They had the doctrine of the cross preached, and the Lord's supper administered among them, in both which Christ crucified, and the nature of his sufferings, had been fully and clearly set forth. Had they been made partakers of the Holy Spirit, by the ministration of the law, or on account of any works done by them in obedience thereto? Was it not by their hearing and embracing the doctrine of faith in Christ alone for justification? Which of these had God owned with tokens of his favour and acceptance? It was not by the first, but the last. And those must be very unwise, who suffer themselves to be turned away from the ministry and doctrine which have been blessed to their spiritual advantage.*

*This doctrine established from the example of Abraham. (6-9)* Even as Abraham believed God, and it was accounted to him for righteousness. *7* Know ye therefore that they which are of faith, the same are the children of Abraham. *8* And the scripture, foreseeing that God would justify the heathen through faith, preached before the gospel unto Abraham, saying, In thee shall all nations be blessed. *9* So then they which be of faith are blessed with faithful Abraham.

6 అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను. 7 కాబట్టి విశ్వాససంబంధులే అబ్రాహాము కుమారులని మీరు తెలిసికొనుడి. 8 దేవుడు విశ్వాస మూలముగా అన్యజనులను నీతిమంతులుగా తీర్చునని లేఖనము ముందుగా చూచి – నీయందు అన్యజను లందరును ఆశీర్వదింపబడుదురు అని అబ్రాహామునకు సువార్తను ముందుగా ప్రకటించెను. 9 కాబట్టి విశ్వాససంబంధులే విశ్వాసముగల అబ్రాహాముతో కూడ ఆశీర్వదింపబడుదురు.

From the tenor of the law and the severity of its curse. (10-14) 10 For as many as are of the works of the law are under the curse: for it is written, Cursed is every one that continueth not in all things which are written in the book of the law to do them. 11 But that no man is justified by the law in the sight of God, it is evident: for, The just shall live by faith. 12 And the law is not of faith: but, The man that doeth them shall live in them. 13 Christ hath redeemed us from the curse of the law, being made a curse for us: for it is written, Cursed is every one that hangeth on a tree: 14 That the blessing of Abraham might come on the Gentiles through Jesus Christ; that we might receive the promise of the Spirit through faith.

10 ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు, ఎందుకనగా – ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు చేయుటయందు నిలుకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది. 11 ధర్మశాస్త్రము చేత ఎవడును దేవునియెదుట నీతిమంతుడని తీర్చబడడను సంగతి స్పష్టమే. ఏలయనగా – నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును. 12 ధర్మశాస్త్రము విశ్వాససంబంధమైనది కాదు గాని దాని విధులను ఆచరించువాడు వాటివలననే జీవించును. 13 ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు, అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తుయేసు ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను; 14 ఇందునుగూర్చి – మ్రాను మీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది.





గలతీ 3వ అధ్యాయము

*The apostle proves the doctrine he had blamed the Galatians for rejecting; namely, that of justification by faith without the works of the law. This he does from the example of Abraham, whose faith fastened upon the word and promise of God, and upon his believing he was owned and accepted of God as a righteous man. The Scripture is said to foresee, because the Holy Spirit that indited the Scripture did foresee. Through faith in the promise of God he was blessed; and it is only in the same way that others obtain this privilege. Let us then study the object, nature, and effects of Abraham's faith; for who can in any other way escape the curse of the holy law? The curse is against all sinners, therefore against all men; for all have sinned, and are become guilty before God: and if, as transgressors of the law, we are under its curse, it must be vain to look for justification by it. Those only are just or righteous who are freed from death and wrath, and restored into a state of life in the favour of God; and it is only through faith that persons become righteous.*

*From the covenant of promises, which the law could not disannul. (15-18) 15* Brethren, I speak after the manner of men; Though it be but a man's covenant, yet if it be confirmed, no man disannulleth, or addeth thereto. *16* Now to Abraham and his seed were the promises made. He saith not, And to seeds, as of many; but as of one, And to thy seed, which is Christ. *17* And this I say, that the covenant, that was confirmed before of God in Christ, the law, which was four hundred and thirty years after, cannot disannul, that it should make the promise of none effect. *18* For if the inheritance be of the law, it is no more of promise: but God gave it to Abraham by promise

15 సహోదరులారా, మనుష్యరీతిగా మాటలాడుచున్నాను; మనుష్యుడు చేసిన ఒడంబడిక యైనను స్థిరపడిన తరువాత ఎవడును దాని కొట్టివేయడు, దానితో మరేమియు కలుపడు. 16 అబ్రాహామునకును అతని సంతానమునకును ఆ వాగ్దానములు చేయబడెను, ఆయన అనేకులను గూర్చి అన్నట్టు–సంతానములకును అని చెప్పక, ఒకని గూర్చిన అన్నట్టే – నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు. 17 నేను చెప్పున దేమనగా – నాలుగువందల ముప్పది సంవత్సరములైన తరువాత వచ్చిన ధర్మశాస్త్రము, వాగ్దానమును నిరర్థకము చేయునంతగా పూర్వమందు దేవునిచేత స్థిరపరచబడిన నిబంధనను కొట్టివేయదు. 18 ఆ స్వాస్థ్యము ధర్మశాస్త్రమూలముగా కలిగిన యెడల ఇక వాగ్దానమూలముగా కలిగినది కాదు. అయితే దేవుడు అబ్రాహామునకు వాగ్దానము వలననే దానిని అనుగ్రహించెను.

*The covenant God made with Abraham, was not done away by the giving the law to Moses. The covenant was made with Abraham and his Seed. It is still in force; Christ abideth for ever in his person, and his spiritual seed, who are his by faith. By this we learn the difference between the promises of the law and those of the gospel. The promises of the law are made to the person of every man; the promises of the gospel are first made to Christ, then by him to those who are by faith ingrafted into Christ.*

*The law was a school master to lead them to Christ. (19-25)* Wherefore then serveth the law? It was added because of transgressions, till the seed should come to whom the promise was

made; and it was ordained by angels in the hand of a mediator. *20* Now a mediator is not a mediator of one, but God is one. *21* Is the law then against the promises of God? God forbid: for if there had been a law given which could have given life, verily righteousness should have been by the law. *22* But the scripture hath concluded all under sin, that the promise by faith of Jesus Christ might be given to them that believe. *23* But before faith came, we were kept under the law, shut up unto the faith which should afterwards be revealed. *24* Wherefore the law was our schoolmaster to bring us unto Christ, that we might be justified by faith. *25* But after that faith is come, we are no longer under a schoolmaster.

## ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యము

19 ఆలాగైతే ధర్మశాస్త్రమెందుకు? ఎవనికి ఆ వాగ్దానము చేయబడెనో ఆ సంతానము వచ్చువరకు అది అతిక్రమములనుబట్టి దానికి తరువాత ఇయ్యబడెను; అది మధ్యవర్తిచేత దేవదూతల ద్వారా నియమింపబడెను. 20 మధ్యవర్తి ఒకనికి మధ్యవర్తి కాదు గాని దేవుడొక్కడే. 21 ధర్మశాస్త్రము దేవుని వాగ్దానములకు విరోధమైనదా? అట్లనరాదు. జీవింపచేయశక్తిగల ధర్మశాస్త్రము ఇయ్యబడి యున్నయెడల వాస్తవముగా నీతి ధర్మశాస్త్ర మూలముగానే కలుగును గాని, 22 యేసుక్రీస్తునందలి విశ్వాసమూలముగా కలిగిన వాగ్దానము విశ్వసించువారికి అనుగ్రహింపబడునట్లు, లేఖనము అందరిని పాపములో బంధించెను. 23 విశ్వాసము వెల్లడికాక మునుపు, ఇక ముందుకు బయలుపరచబడబోవు విశ్వాసమవలంబింపవలసిన వారముగా చెరలో ఉంచబడినట్టు మనము ధర్మశాస్త్రమునకు లోనైనవారమైతిమి. 24 కాబట్టి మనము విశ్వాసమూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తునొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. 25 అయితే విశ్వాసము వెల్లడి ఆయెను గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము.

*If that promise was enough for salvation, wherefore then serveth the law? The Israelites, though chosen to be God's peculiar people, were sinners as well as others. The law was not intended to discover a way of justification, different from that made known by the promise, but to lead men to see their need of the promise, by showing the sinfulness of sin, and to point to Christ, through whom alone they could be pardoned and justified. The promise was given by God himself; the law was given by the ministry of angels, and the hand of a mediator, even Moses. Hence the law could not be designed to set aside the promise. A mediator, as the very term signifies, is a friend that comes between two parties, and is not to act merely with and for one of them.*

*Under the gospel state true believers are all one in Christ. (26-29)* *26* For ye are all the children of God by faith in Christ Jesus. *27* For as many of you as have been baptized into Christ have put on Christ. *28* There is neither Jew nor Greek, there is neither bond nor free, there is neither male nor female: for ye are all one in Christ Jesus. *29* And if ye be Christ's, then are ye Abraham's seed, and heirs according to the promise.



*6*



## విశ్వాసమువలని ఫలితము

26 యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులై యున్నారు. 27 క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. 28 ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు. 29 మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు.

*Real Christians enjoy great privileges under the gospel; and are no longer accounted servants, but sons; not now kept at such a distance, and under such restraints as the Jews were. Having accepted Christ Jesus as their Lord and Saviour, and relying on him alone for justification and salvation, they become the sons of God. But no outward forms or profession can secure these blessings; for if any man have not the Spirit of Christ, he is none of his. In baptism we put on Christ; therein we profess to be his disciples.*

# GALATIANS 4

*The folly of returning to legal observances for justification. (1-7)* Now I say, That the heir, as long as he is a child, differeth nothing from a servant, though he be lord of all; *2* But is under tutors and governors until the time appointed of the father. *3* Even so we, when we were children, were in bondage under the elements of the world: *4* But when the fulness of the time was come, God sent forth his Son, made of a woman, made under the law, *5* To redeem them that were under the law, that we might receive the adoption of sons. *6* And because ye are sons, God hath sent forth the Spirit of his Son into your hearts, crying, Abba, Father. *7* Wherefore thou art no more a servant, but a son; and if a son, then an heir of God through Christ.

# 4వ అధ్యాయము

## క్రీస్తునందలి విశ్వాసము ద్వారా కలుగు దైవ కుమారత్వరము

మరియు నేను చెప్పునదేమనగా, వారసుడు అన్నిటికీకర్తయైయున్నను బాలుడై వున్నంతకాలము అతనికిని దాసునికిని ఏ భేదమును లేదు. 2 తండ్రిచేత నిర్ణయింపబడిన దినము వచ్చువరకు అతడు సంరక్షకుల యొక్కయు గృహనిర్వాహకుల యొక్కయు అధీనములో ఉండును. 3 అటువలె మనమును బాలురమై యున్నప్పుడు లోక సంబంధమైన మూలపాఠములకు లోబడి దాసులమై యుంటిమి; 4 అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; 5 ఆయన స్త్రీయందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను. 6 మరియు మీరు కుమారులై యున్నందున – నాయనా, తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను. 7 కాబట్టి నీవిక దాసుడవు కావు, కుమారుడవే, కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు.

*The apostle deals plainly with those who urged the law of Moses together with the gospel of Christ, and endeavoured to bring believers under its bondage. They could not fully understand the meaning of the law as given by Moses. And as that was a dispensation of darkness, so of bondage; they were tied to many burdensome rites and observances, by which they were taught and kept subject like a child under tutors and governors. We learn the happier state of Christians under the gospel dispensation.*

*The happy change made in the Gentile believers. (8-11)* Howbeit
then, when ye knew not God, ye did service unto them which by nature
are no gods. *9* But now, after that ye have known God, or rather are
known of God, how turn ye again to the weak and beggarly elements,
whereunto ye desire again to be in bondage? *10* Ye observe days, and
months, and times, and years. *11* I am afraid of you, lest I have
bestowed upon you labour in vain.

## విశ్వాసమునుండి వెనుకకు మరల కూడదని పౌలు హెచ్చరిక

8 ఆ కాలమందైతే మీరు దేవుని ఎరుగనివారై, నిజమునకు దేవుళ్లు కానివారికి
దాసులై యుంటిరి గాని, 9 ఇప్పుడు మీరు దేవునిని ఎరిగినవారును, మరి విశేషముగా
దేవునిచేత ఎరుగబడిన వారునైయున్నారు గనుక, బలహీనమైనవి, నిష్ప్రయోజనమైనవియునైన
మూలపాఠములతట్టు మరల తిరుగనేల ? మునుపటివలె మరల వాటికి దాసులైయుండ
గోరనేల? 10 మీరు దినములను, మాసములను, ఉత్సవకాలములను, సంవత్సరములను
ఆచరించుచున్నారు. 11 మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమై పోవునేమో అని
మిమ్మును గూర్చి భయపడుచున్నాను.

*The happy change whereby the Galatians were turned from idols to the living God, and through Christ had received the adoption of sons, was the effect of his free and rich grace; they were laid under the greater obligation to keep to the liberty wherewith he had made them free. All our knowledge of God begins on his part; we know him because we are known of him. Though our religion forbids idolatry, yet many practise spiritual idolatry in their hearts. For what a man loves most, and cares most for, that is his god: some have their riches for their god, some their pleasures, and some their lusts.*

*The apostle reasons against following false teachers. (12-18)*
Brethren, I beseech you, be as I am; for I am as ye are: ye have not
injured me at all. *13* Ye know how through infirmity of the flesh I
preached the gospel unto you at the first. *14* And my temptation which
was in my flesh ye despised not, nor rejected; but received me as an
angel of God, even as Christ Jesus. *15* Where is then the blessedness
ye spake of? for I bear you record, that, if it had been possible, ye
would have plucked out your own eyes, and have given them to me.
*16* Am I therefore become your enemy, because I tell you the truth?17
They zealously affect you, but not well; yea, they would exclude you,
that ye might affect them. *18* But it is good to be zealously affected
always in a good thing, and not only when I am present with you



7



12 సహోదరులారా, నేను మీవంటివాడనైతిని గనుక మీరును నావంటివారు
కావలెనని మిమ్మును వేడుకొనుచున్నాను. 13 మీరు నాకు అన్యాయము చేయలేదు.
మొదటిసారి శరీరదౌర్బల్యము కలిగినను నేను సువార్త మీకు ప్రకటించితినని మీకు
ప్రకటించితినని మీరెరుగుదురు. 14 అప్పుడు నా శరీరములో మీకు శోధనగా ఉండిన
దానినిబట్టి నన్ను మీరు తృణీకరింపలేదు, నిరాకరింపనైనను లేదు గాని దేవుని దూతనువలెను,
క్రీస్తుయేసునువలెను నన్ను అంగీకరించితిరి. 15 మీరు చెప్పుకొనిన ధన్యత ఏమైనది?
శక్యమైతే మీ కన్నులు ఊడబీకి నాకిచ్చివేసి యుందురని మీ పక్షమున సాక్ష్యము
పలుకుచున్నాను. 16 నేను మీతో నిజమాడినందున మీకు శత్రువునైతినా? 17 వారు మీ
మేలు కోరి మిమ్మును ఆసక్తితో వెంటాడువారు కారు; మీరే తమ్మును వెంటాడవలెనని
మిమ్మును బయటికి త్రోసివేయ గోరుచున్నారు. 18 నేను మీ యొద్ద ఉన్నప్పుడు మాత్రమే
గాక ఎల్లప్పుడును మంచి విషయములో ఆసక్తిగానుండుట యుక్తమే.

The apostle desires that they would be of one mind with him respecting the law of Moses, as well as united with him in love. In reproving others, we should take care to convince them that our reproofs are from sincere regard to the honour of God and religion and their welfare. The apostle reminds the Galatians of the difficulty under which he laboured when he first came among them. But he notices, that he was a welcome messenger to them. Yet how very uncertain are the favour and respect of men! Let us labour to be accepted of God.

*He expresses his earnest concern for them. (19,20)* My little
children, of whom I travail in birth again until Christ be formed in
you, *20* I desire to be present with you now, and to change my voice;
for I stand in doubt of you.

19 నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల
నాకు ప్రసవ వేదన కలుగుచున్నది. 20 మిమ్మును గూర్చి ఎటు తోచక యున్నాను; నేనిప్పుడే
మీ మధ్యకు వచ్చి మరియొక విధముగా మీతో మాటలాడగోరుచున్నాను.

*The Galatians were ready to account the apostle their enemy, but he assures them he was their friend; he had the feelings of a parent toward them. He was in doubt as to their state, and was anxious to know the result of their present delusions.*

*And then explains the difference between what is to be expected
from the law, and from the gospel. (21-31)* Tell me, ye that desire to be
under the law, do ye not hear the law? *22* For it is written, that Abraham
had two sons, the one by a bondmaid, the other by a freewoman.
*23* But he who was of the bondwoman was born after the flesh; but he
of the freewoman was by promise. *24* Which things are an allegory:
for these are the two covenants; the one from the mount Sinai, which
gendereth to bondage, which is Agar. *25* For this Agar is mount Sinai
in Arabia, and answereth to Jerusalem which now is, and is in bondage
with her children. *26* But Jerusalem which is above is free, which is
the mother of us all. *27* For it is written, Rejoice, thou barren that
bearest not; break forth and cry, thou that travailest not: for the desolate
hath many more children than she which hath an husband. *28* Now

we, brethren, as Isaac was, are the children of promise. *29* But as then he that was born after the flesh persecuted him that was born after the Spirit, even so it is now. *30* Nevertheless what saith the scripture? Cast out the bondwoman and her son: for the son of the bondwoman shall not be heir with the son of the freewoman. *31* So then, brethren, we are not children of the bondwoman, but of the free.

## పాత నిబంధన నుండి ఒక సాదృశ్యము

21 ధర్మశాస్త్రమునకు లోబడియుండ గోరువారలారా, మీరు ధర్మశాస్త్రము వినుటలేదా? నాతో చెప్పుడి. 22 దాసివలన ఒకడును స్వతంత్రురాలి వలన ఒకడును ఇద్దరు కుమారులు అబ్రాహామునకు కలిగిరని వ్రాయబడియున్నది గదా ? 23 అయినను దాసివలన పుట్టినవాడు శరీర ప్రకారము పుట్టెను, స్వతంత్రురాలివలన పుట్టినవాడు వాగ్దానమునుబట్టి పుట్టెను. 24 ఈ సంగతులు అలంకార రూపకముగా చెప్పబడియున్నవి. ఈ స్త్రీలు రెండు నిబంధనలైయున్నారు; వాటిలో ఒకటి సీనాయి కొండ సంబంధమైనదై దాస్యములో ఉండుటకు పిల్లలు కనును; ఇది హాగరు. 25 ఈ హాగరు అనునది అరేబియా దేశములో ఉన్న సీనాయి కొండయే. ప్రస్తుత మందున్న యెరూషలేము దాని పిల్లలతో కూడ దాస్యమందున్నది గనుక ఆ నిబంధన దానికి దీటయి యున్నది. 26 అయితే పైనున్న యెరూషలేము స్వతంత్రముగా ఉన్నది; అది మనకు తల్లి. 27 ఇందుకు – కనని గొడ్రాలా, సంతోషించుము. ప్రసవ వేదనపడని దానా, బిగ్గరగా కేకలు వేయుము; ఏలయనగా, పెనిమిటిగలదాని పిల్లలకంటె పెనిమిటిలేనిదాని పిల్లలు ఎక్కువ మంది ఉన్నారు అని వ్రాయబడియున్నది. 28 సహోదరులారా, మనమును ఇస్సాకువలె వాగ్దానమునుబట్టి పుట్టిన కుమారులమైయున్నాము. 29 అప్పుడు శరీరమునుబట్టి పుట్టినవాడు ఆత్మనుబట్టి పుట్టినవానిని ఏలాగు హింసపెట్టెనో, ఇప్పుడును ఆలాగే జరుగుచున్నది. 30 ఇందును గూర్చి లేఖనమేమి చెప్పుచున్నది ? – దాసిని, దాని కుమారుని వెళ్లగొట్టుము, దాసి కుమారుడు స్వతంత్రురాలి కుమారునితోపాటు వారసుడైయుండడు. 31 కాగా సహోదరులారా, మనము స్వతంత్రురాలి కుమారులమే గాని దాసి కుమారులము కాము.

*The difference between believers who rested in Christ only, and those who trusted in the law, is explained by the histories of Isaac and Ishmael. These things are an allegory, wherein, beside the literal and historical sense of the words, the Spirit of God points out something further. Hagar and Sarah were apt emblems of the two different dispensations of the covenant. The heavenly Jerusalem, the true church from above, represented by Sarah, is in a state of freedom, and is the mother of all believers, who are born of the Holy Spirit. They were by regeneration and true faith, made a part of the true seed of Abraham, according to the promise made to him. The history thus explained is applied. So then, brethren, we are not children of the bond-woman, but of the free. If the privileges of all believers were so great, according to the new covenant, how absurd for the Gentile converts to be under that law, which could not deliver the unbelieving Jews from bondage or condemnation! We should not have found out this allegory in the history of Sarah and Hagar, if it had not been*







*shown to us, yet we cannot doubt it was intended by the Holy Spirit. It is an explanation of the subject, not an argument in proof of it. The two covenants of works and grace, and legal and evangelical professors, are shadowed forth. Works and fruits brought forth in a man's own strength, are legal. But if arising from faith in Christ, they are evangelical.*

# GALATIANS 5

*An earnest exhortation to stand fast in the liberty of the gospel. (1-12)* Stand fast therefore in the liberty wherewith Christ hath made us free, and be not entangled again with the yoke of bondage. *2* Behold, I Paul say unto you, that if ye be circumcised, Christ shall profit you nothing. *3* For I testify again to every man that is circumcised, that he is a debtor to do the whole law. *4* Christ is become of no effect unto you, whosoever of you are justified by the law; ye are fallen from grace. *5* For we through the Spirit wait for the hope of righteousness by faith. *6* For in Jesus Christ neither circumcision availeth any thing, nor uncircumcision; but faith which worketh by love. *7* Ye did run well; who did hinder you that ye should not obey the truth? *8* This persuasion cometh not of him that calleth you. *9* A little leaven leaveneth the whole lump. *10* I have confidence in you through the Lord, that ye will be none otherwise minded: but he that troubleth you shall bear his judgment, whosoever he be. *11* And I, brethren, if I yet preach circumcision, why do I yet suffer persecution? then is the offence of the cross ceased. *12* I would they were even cut off which trouble you.

# 5వ అధ్యాయము

## క్రీస్తుని గాని ధర్మశాస్త్రమును గాని తామే ఏర్పాటు చేసుకొనవలెనని పౌలుబోధ

ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడిక్రింద చిక్కుకొనకుడి. 2 చూడుడి; మీరు సున్నతి పొందినయెడల క్రీస్తువలన మీకు ప్రయోజన మేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను. 3 ధర్మశాస్త్రము యావత్తు ఆచరింపబద్ధుడై యున్నాడని సున్నతి పొందిన ప్రతి మనుష్యునికి నేను మరల దృఢముగా చెప్పుచున్నాను. 4 మీలో ధర్మశాస్త్రమువలన నీతిమంతులని తీర్చబడువారెవరో వారు క్రీస్తులో నుండి బొత్తిగా వేరుచేయబడి యున్నారు, కృప లోనుండి తొలగిపోయి యున్నారు. 5 ఏలయనగా, మనము విశ్వాసము గలవారమై నీతి కలుగునను నిరీక్షణ సఫలమగునని ఆత్మ ద్వారా ఎదురుచూచుచున్నాము. 6 యేసుక్రీస్తు నందుండువారికి సున్నతి పొందుటయందేమియు లేదు, పొందక పోవుటయందేమియు లేదు గాని ప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును. 7 మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి; సత్యమునకు విధేయులు కాకుండ మిమ్మును ఎవడు అడ్డగించెను? 8 ఈ ప్రేరేపణ మిమ్మును పిలుచుచున్న వానివలన కలుగలేదు. 9 పులిసిన పిండి కొంచెమైనను ముద్ద అంతయు పులియచేయును. 10 మీరెంత మాత్రమును వేరుగా ఆలోచింపరని ప్రభువు నందు మిమ్మును గూర్చి నేను రూఢిగా నమ్ముకొనుచున్నాను. మిమ్మును కలవర పెట్టుచున్నవాడు

ఎవడైనను వాడు తగిన శిక్షను భరించును. 11 సహోదరులారా, సున్నతి పొందవలెనని
నేనింకను ప్రకటించుచున్నయెడల ఇప్పటికిని హింసింపబడనేల ? ఆ పక్షమున సిలువ
విషయమైన అభ్యంతరము తీసివేయబడునుగదా ? 12 మిమ్మును కలవరపెట్టువారు తమ్మును
తాము ఛేదించుకొనుట మేలు.

*Christ will not be the Saviour of any who will not own and rely upon him as their only Saviour. Let us take heed to the warnings and persuasions of the apostle to stedfastness in the doctrine and liberty of the gospel. All true Christians, being taught by the Holy Spirit, wait for eternal life, the reward of righteousness, and the object of their hope, as the gift of God by faith in Christ; and not for the sake of their own works. The Jewish convert might observe the ceremonies or assert his liberty, the Gentile might disregard them or might attend to them, provided he did not depend upon them. No outward privileges or profession will avail to acceptance with God, without sincere faith in our Lord Jesus. True faith is a working grace; it works by love to God, and to our brethren. May we be of the number of those who, through the Spirit, wait for the hope of righteousness by faith. The danger of old was not in things of no consequence in themselves, as many forms and observances now are. But without faith working by love, all else is worthless, and compared with it other things are of small value. The life of a Christian is a race, wherein he must run, and hold on, if he would obtain the prize. It is not enough that we profess Christianity, but we must run well, by living up to that profession. Many who set out fairly in religion, are hindered in their progress, or turn out of the way. It concerns those who begin to turn out of the way, or to tire in it, seriously to inquire what hinders them.*

*To take heed of indulging a sinful temper. (13-15)* For, brethren,
ye have been called unto liberty; only use not liberty for an occasion to
the flesh, but by love serve one another. *14* For all the law is fulfilled
in one word, even in this; Thou shalt love thy neighbour as thyself.
*15* But if ye bite and devour one another, take heed that ye be not
consumed one of another.

## స్వాతంత్ర్యము ప్రేమవలన ఏలబడుట

13 సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే
ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును శారీర క్రియలకు హేతువు చేసికొనక, ప్రేమ కలిగినవారై
యొకనికొకడు దాసులైయుండుడి. 14 ధర్మశాస్త్ర మంతయు నిన్ను వలె నీ పొరుగువానిని
ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది. 15 అయితే మీరు ఒకనినొకడు
కరచుకొని భక్షించిన యెడల మీరు ఒకనివలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి.

*The gospel is a doctrine according to godliness, 1Ti 6:3, and is so far from giving the least countenance to sin, that it lays us under the strongest obligation to avoid and subdue it. The apostle urges that all the law is fulfilled in one word, even in this, Thou shalt love thy neighbour as thyself. If Christians, who should help one another, and rejoice one another, quarrel, what can be expected but that the God of love should deny his grace, that the Spirit of love should depart, and the evil spirit, who seeks their destruction, should prevail? Happy would it be, if Christians, instead of biting and devouring one another on account of different opinions, would set themselves against sin in themselves, and in the places where they live*







*And to walk in the Spirit, and not to fulfil the lusts of the flesh:
the works of both are described. (16-26) 16* This I say then, Walk in the
Spirit, and ye shall not fulfil the lust of the flesh. *17* For the flesh
lusteth against the Spirit, and the Spirit against the flesh: and these
are contrary the one to the other: so that ye cannot do the things that
ye would. *18* But if ye be led of the Spirit, ye are not under the law.
*19* Now the works of the flesh are manifest, which are these; Adultery,
fornication, uncleanness, lasciviousness, *20* Idolatry, witchcraft,
hatred, variance, emulations, wrath, strife, seditions, heresies,
*21* Envyings, murders, drunkenness, revellings, and such like: of the
which I tell you before, as I have also told you in time past, that they
which do such things shall not inherit the kingdom of God. *22* But the
fruit of the Spirit is love, joy, peace, longsuffering, gentleness, goodness,
faith, *23* Meekness, temperance: against such there is no law. *24* And
they that are Christ's have crucified the flesh with the affections and
lusts. *25* If we live in the Spirit, let us also walk in the Spirit. *26* Let us
not be desirous of vain glory, provoking one another, envying one another.

## పరిశుద్ధాత్మ నడిపింపు

16 నేను చెప్పునదేమనగా, ఆత్మానుసారముగా నడుచుకొనుడి. అప్పుడు మీరు
శరీరేచ్ఛను నెరవేర్చరు. 17 శరీరము ఆత్మకును, ఆత్మ శరీరమునకును విరోధముగా
అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేమి చేయ
నిశ్చయింతురో వాటిని చేయకుందురు. 18 మీరు ఆత్మచేత నడిపింపబడిన యెడల
ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు. 19 శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా–
జారత్వము, అపవిత్రత, కాముకత్వము, 20 విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు,
కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, 21 భేదములు, విమతములు, అసూయలు,
మత్తతలు, అల్లరితోకూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన
ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా
చెప్పుచున్నాను. 22 అయితే ఆత్మ ఫలమేమనగా– ప్రేమ, సంతోషము, సమాధానము,
దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము.
23 ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. 24 క్రీస్తుయేసు సంబంధులు శరీరమును
దాని ఇచ్ఛలతోను దురాశలతోను సిలువవేసియున్నారు. 25 మనము ఆత్మ ననుసరించి
జీవించువారమైతిమా, ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము. 26 ఒకరి నొకరము
వివాదమునకు రేపకయు, ఒకరియందొకరము అసూయపడకయు వృధాగా అతిశయపడకయు
ఉందము.

*If it be our care to act under the guidance and power of the blessed Spirit, though we may not be freed from the stirrings and oppositions of the corrupt nature which remains in us, it shall not have dominion over us. Believers are engaged in a conflict, in which they earnestly desire that grace may obtain full and speedy victory. And those who desire thus to give themselves up to be led by the Holy Spirit, are not under the law as a covenant of works, nor exposed to its awful curse. Their hatred of sin, and desires after holiness, show that they have a part in the salvation of the gospel.*

# GALATIANS 6

*Exhortations to meekness,gentleness,and humility. (1-5)* Brethren,if a man be overtaken in a fault, ye which are spiritual, restore such an one in the spirit of meekness; considering thyself, lest thou also be tempted. *2* Bear ye one another's burdens, and so fulfil the law of Christ. *3* For if a man think himself to be something, when he is nothing, he deceiveth himself. *4* But let every man prove his own work, and then shall he have rejoicing in himself alone, and not in another. *5* For every man shall bear his own burden.

## 6వ అధ్యాయము

### అభ్యాస సిద్ధమైన హెచ్చరికలు

సహోదరులారా, ఒకడు ఏ తప్పిదములోనైనను చిక్కుకొనినయెడల ఆత్మసంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింప బడుదునేమో అని తన విషయమై చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టివానిని మంచి దారికి తీసికొని రావలెను. 2 ఒకని భారముల నొకడు భరించి, ఈలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి. 3 ఎవడైనను వట్టివాడైయుండి తాను ఎన్నికైనవాడనని ఎంచుకొనినయెడల తన్నుతానే మోసపరచు కొనును. 4 ప్రతివాడును తాను చేయుపనిని పరీక్షించి చూచుకొనవలెను; అప్పుడు ఇతరునిబట్టి కాక తననుబట్టియే అతనికి అతిశయము కలుగును. 5 ప్రతివాడును తన బరువు తానే భరించు కొనవలెను గదా ?

*We are to bear one another's burdens. So we shall fulfil the law of Christ. This obliges to mutual forbearance and compassion towards each other, agreeably to his example. It becomes us to bear one another's burdens, as fellow-travellers. It is very common for a man to look upon himself as wiser and better than other men, and as fit to dictate to them. Such a one deceives himself; by pretending to what he has not, he puts a cheat upon himself, and sooner or later will find the sad effects. This will never gain esteem, either with God or men. Every one is advised to prove his own work.*

*To kindness towards all men, especially believers. (6-11)* *6* Let him that is taught in the word communicate unto him that teacheth in all good things. *7* Be not deceived; God is not mocked: for whatsoever a man soweth, that shall he also reap. *8* For he that soweth to his flesh shall of the flesh reap corruption; but he that soweth to the Spirit shall of the Spirit reap life everlasting. *9* And let us not be weary in well doing: for in due season we shall reap, if we faint not. *10* As we have therefore opportunity, let us do good unto all men, especially unto them who are of the household of faith.

6 వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్యవలెను. 7 మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. 8 ఏలాగనగా, తన శరీరేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంట కోయును. ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మ నుండి నిత్యజీవమను పంట కోయును. 9 మనము మేలుచేయుట యందు విసుకక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంటకోతుము. 10 కాబట్టి మనకు సమయము



*10*



దొరకినకొలది అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహమునకు చేరినవారియెడలను మేలు చేయుదుము. 11 నా స్వహస్తముతో మీకెంత పెద్ద అక్షరములతో వ్రాయుచున్నానో చూడుడి.

*Many excuse themselves from the work of religion, though they may make a show, and profess it. They may impose upon others, yet they deceive themselves if they think to impose upon God, who knows their hearts as well as actions; and as he cannot be deceived, so he will not be mocked.*

*The Galatians guarded against the judaizing teachers. (12-15)* Ye see how large a letter I have written unto you with mine own hand. *12* As many as desire to make a fair shew in the flesh, they constrain you to be circumcised; only lest they should suffer persecution for the cross of Christ. *13* For neither they themselves who are circumcised keep the law; but desire to have you circumcised, that they may glory in your flesh. *14* But God forbid that I should glory, save in the cross of our Lord Jesus Christ, by whom the world is crucified unto me, and I unto the world. *15* For in Christ Jesus neither circumcision availeth any thing, nor uncircumcision, but a new creature.

### ముగింపు మాటలు

12 శరీర విషయమందు చక్కగా అగపడ గోరువారెవరో వారు తాము క్రీస్తు యొక్క సిలువ విషయమై హింస పొందకుండుటకు మాత్రమే సున్నతి పొందవలెనని మిమ్మును బలవంతము చేయుచున్నారు. 13 అయితే వారు సున్నతిపొందిన వారైనను ధర్మశాస్త్రము ఆచరింపరు; తాము మీ శరీరవిషయమందు అతిశయించు నిమిత్తము మీరు సున్నతి పొందవలెనని కోరుచున్నారు. 14 అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక; దానివలన నాకు లోకమును, లోకమునకు నేనును సిలువవేయబడి యున్నాము. 15 క్రొత్తసృష్టి పొందుటయే గాని సున్నతి పొందుటయందేమియు లేదు, పొందకపోవుట యందేమియు లేదు.

*Proud, vain, and carnal hearts, are content with just so much religion as will help to keep up a fair show. But the apostle professes his own faith, hope, and joy; and that his principal glory was in the cross of Christ. By which is here meant, his sufferings and death on the cross, the doctrine of salvation by a crucified Redeemer. By Christ, or by the cross of Christ, the world is crucified to the believer, and he to the world. The more we consider the sufferings of the Redeemer from the world, the less likely shall we be to love the world.*

*A solemn blessing. (16-18)* *16* And as many as walk according to this rule, peace be on them, and mercy, and upon the Israel of God. *17* From henceforth let no man trouble me: for I bear in my body the marks of the Lord Jesus. *18* Brethren, the grace of our Lord Jesus Christ be with your spirit. Amen.

16 ఈ పద్ధతి చొప్పున నడుచుకొను వారికందరికి, అనగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక. 17 నేను యేసుయొక్క ముద్రలు నా శరీరమందు ధరించి యున్నాను, ఇక మీదట ఎవడును నన్ను శ్రమపెట్టవద్దు. 18 సహోదరులారా, మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మతో ఉండును గాక. ఆమేన్.